
2లో

# భూ సమస్యలపైనే అధికంగా అర్జీలు

- సబ్ కలెక్టర్ త్రివినాగ్

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 05 ఆదివారం సంపుటి : 29 సంచిక : 05

# నేడే హైందవ శంఖారావం





(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

- కాషాయమయం కానున్న కేసరపల్లి
- ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభకు ముస్తాబైన మైదానం

విజయవాడ సమీపంలోని గన్నవరం దగ్గర గల కేసరపల్లి హైందవ శంఖారావ మహాసభకు సర్వ సొబగులు రూపుదిద్దుకుంది. హిందూ దేవాలయాల రక్షణ, దేవాలయాల వ్యవస్థపై జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నేడు కేసరిపల్లి వద్ద జరుగుతున్న హైందవ శంఖారావానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి హిందువులు లక్షలాదిగా తరలి వస్తున్నారు. ఇందు కోసం శనివారం పొద్దు పోయేసరికి ఏర్పాట్లు అన్ని పూర్తి చేసి మైదానాన్ని సిద్ధంగా ఉంచారు. రాష్ట్రంలో దేవాలయాల్లో అన్యమతస్తుల పెత్తనం, హిందూ దేవాలయ ఆదాయాన్ని ఇతర మతాల అభివృద్ధికి కేటాయించడం,ఆలయాల్లో ఇతర మతస్తులు పనిచేయడం వీటన్నిటిని వ్యతిరేకిస్తూ విశ్వహిందూ పరిషత్తు ఈ మహా ఉద్యమానికి శ్రీకారం చుట్టింది.ముస్లిం,క్రైస్తవ ఆలయాలకు లేని ప్రభుత్వ పెత్తనం హిందూ దేవాలయాలకు ఎందుకు అంటూ ప్రశ్నిస్తుంది. స్వామీజీలకు, ధార్మిక సంస్థల ప్రతినిధులకు హిందూ దేవాలయాల నిర్వహణ అప్ప చెప్పాలని డిమాండ్ చేస్తూ విశ్వహిందూ పరిషత్తు లక్షలాదిమంది హిందువుల తోటి హైందవ శంఖారావానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దాదాపు నెల రోజుల నుండి విశ్వహిందూ పరిషత్తు,ఇతర హిందూ సంఘాలు గ్రామ గ్రామాన హైందవ శంఖారావం విజయవంతం చేసేందుకు ప్రచార కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు. నేటి ఉదయం 10 గంటలకు విజయవాడకు చేరుకునేలా నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 5 లక్షల మందికి అల్పాహారం, భోజనము, మంచినీరు సిద్ధంగా ఉంచారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఎంపిక చేసి, పార్కింగ్ సమీపంలోనే భోజనాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఐదు లక్షల మంది వచ్చినా ఎక్కడ తొక్కిసలాట లేకుండా ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఇప్పటికే విశ్వహిందూ పరిషత్తు ముఖ్య ప్రతినిధులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి వినతిపత్రం అందజేశారు. హిందువుల మనోభావాలు



దెబ్బ తినేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తే ఇక ఏమాత్రం ఉపేక్షించబోమంటూ పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు,స్వామీజీలు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఇప్పటికే స్పష్టమైన అల్టిమేటాన్ని ప్రభుత్వాలకు జారీ చేశారు. హిందూ

2లో

# వైకుంఠ ఏకాదశికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు

- సామాన్య భక్తులకు పెద్ద పీట
- భక్తులు సంయమనంతో టోకెన్లు పొంది స్వామి వారిని దర్శించుకోవాలి
- టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు



(అగ్ని ప్రతినిధి,తిరుపతి)

వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో సామాన్య భక్తులు ప్రశాంతంగా శ్రీవారిని దర్శించుకునేలా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. 2025 జనవరి 10 నుండి 19వ తేదీ వరకు భక్తులు శ్రీవారి దర్శించుకునేందుకు వీలుగా టిటిడి అధికారులు, మునిసిపల్ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి శనివారం రామచంద్ర పుష్కరిణి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మీడియాతో మాట్లాడుతూ భక్తులు సంయమనం పాటించి శ్రీవారిని దర్శించుకోవాలని సూచించారు. 10 రోజుల పాటు భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసేందుకు వీలుగా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు.ఇందుకోసం తిరుపతిలోని 8 కేంద్రాలలో 90 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు మంజూరు చేస్తారన్నారు. తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగి పట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు.జనవరి 13 నుండి

2లో

# అంధుల ఆశాకిరణం లూయిస్ బ్రెయిలీ



- నియోజకవర్గ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 04): ప్రఖ్యాత బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు స్థానిక

2లో

## భూ సమస్యలపైనే అధికంగా అర్జీలు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 04): స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణ లో శనివారం తహసిల్దార్ చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ పాల్గొన్నారు. ఈ సదస్సులో భూ సమస్యలపై అర్జీలు అధికంగా వస్తున్నాయని సబ్ కలెక్టర్ త్రివినాగ్ తెలిపారు. ల్యాండ్ గ్రాబింగ్ పై వస్తున్న అర్జీలను సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహశీల్దార్ చిరంజీవి క్షుణ్ణంగా పరిశీలించారు. ల్యాండ్ గ్రాబింగ్ కు పాల్పడిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి , మునిసిపల్ కమీషనర్ నారాయణ రావు,సర్వేయర్ సంజీవయ్య పాల్గొన్నారు .

## నేడే హైందవ శంఖారావం

మొదటి పేజీ తరువాయి

దేవాలయాలను హిందువులే నిర్వహించుకునేలా, హిందూ దేవాలయాల ఆదాయాన్ని హిందువుల అభివృద్ధికి ఉపయోగించేలా విశ్వహిందూ పరిషత్ నేతృత్వంలో ఈ ఉద్యమం ప్రారంభమైంది.కేసరపల్లి ప్రాంతాలన్నీ కాషాయ ధ్వజాలతో రెపరెపలాడుతున్నాయి. తెలతెలవారుతుండగా భానుని కాషాయ కాంతులు భూమ్మీద వాలే లోపే వేలాదిమంది కార్యకర్తలు, హిందూసోదరులు కేసరపల్లికి బారులు తీరే అవకాశం ఉంది. ఉదయం 10 గంటలకల్లా సభా ప్రాంగణం నిండే అవకాశం ఉండడం మధ్యాహ్నం వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నం నుంచి సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాలకు కార్యక్రమం పూర్తిచేసి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కార్యకర్తలను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే కార్యకర్తలు, ప్రత్యేక వాహనాల్లో పలు జాగ్రత్తలు తీసుకుంటూ హైందవ శంఖారావానికి వస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్లో హిందూ సంఘటిత శక్తిని ప్రదర్శించేందుకు విజయవాడ సమీపంలోని కేసరపల్లి కాషాయమయం కానుంది.

## అంధుల ఆశాకిరణం లూయిస్ బ్రెయిలీ

మొదటి పేజీ తరువాయి

జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వై పాలెం ఇన్చార్జి ఏరిక్షన్ బాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎంతో మంది అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు బ్రెయిలీ అని కొనియాడారు. చిన్న వయస్సులోనే చూపును కోల్పోయిన బ్రెయిలీ సృష్టించిన అక్షర లిపి అంధులకు ఆశాకిరణం గా మారిందని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ బ్రెయిలీ లిపి వలన చాలా మంది విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజంలో మంచి హోదాల్లో పనిచేస్తున్నారు అని తెలియచేసారు. ఈరోజుల్లో ఎలక్ట్రానిక్ బ్రెయిల్లీ వాడుతున్నమంటే దానికి పునాది వేసింది బ్రెయిలీ అని యం ఈ ఓ 2 మల్లు నాయక్ కొనియాడారు. తదనంతరం యం ఈ ఓ ఆంజనెయులు 15మంది అంధ విద్యార్థులకు బహుమతి గా ఇచ్చిన దుప్పట్లును ఏరిక్షన్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. మండలానికి చెందిన 67 మంది దివ్యంగ విద్యార్థులకు సమగ్ర శిక్ష ద్వారా ఇచ్చే రవాణా భత్యం షుమారు రూ. 2లక్షలు వారి ఖాతాలకు జమచేయడం జరిగింది. ఆ మొత్తం నగదును చెక్ రూపంలో విద్యార్థులకు ఏరిక్షన్ బాబు అందించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప రాణి,హెచ్ యం రమాదేవి, గుమ్మా రాజయ్య ప్రత్యేక ఉపాధ్యాయులు సాదిక్, చెన్నకేశవులు,సురేష్, సి ఆర్ పి లు,తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

19వ తేదీ వరకు ఏరోజు కారోజు ముందు రోజు టోకెన్లను తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో మాత్రమే టోకెన్లు జారీ చేసేందుకు వీలుగా పనులు జరుగు తున్నాయని తెలిపారు. తిరుపతిలో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, బారికేడ్లు, షెడ్లు, భద్రత, తాగునీరు, మరుగుదొడ్లు తదితర పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో ఎం.గౌతమి,సివిఎస్వో శ్రీధర్, మునిసిపల్ కమిషనర్ ఎన్ మౌర్య,టిటిడి సీఈ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బాధ్యతలు తీసుకున్న వెంటనే సేవా కార్యక్రమాలు ప్రారంభించిన వాసవి క్లబ్ నూతన కమిటీ




అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 04): విజయవాడలో నేడు జరగబోయే హైందవ శంఖారావం కార్యక్రమానికి వాసవి క్లబ్ మార్కాపురం వారు చేయూత ఇచ్చారు. రూమ్ నెట్ ఫ్రెండ్స్ వారి ఆర్థిక సహకారంతో 15 వేల రూపాయలు అందించారు. హైందవ శంఖారావ కార్యక్రమాన్ని ప్రతి హిందూ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మార్కాపురం అధ్యక్షులు గాజులపల్లి ప్రసాద్, కోశాధికారి సూరే శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు గార్లపాటి రామకృష్ణా రావు, వాసవి క్లబ్ సభ్యులు రూమ్ నెట్ ఫ్రెండ్స్ పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజనం



**- డొక్కా సీతమ్మ భోజనం పథకం అభినందనీయం**

**- పేద విద్యార్థుల కు ఒక వరం ఇంచార్జి ఎరిక్షన్ బాబు**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 04): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని ప్రారంభించారు. 5 - 18 సంవత్సరాల విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందించాలనేదే సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ పథకం ద్వారా పేద విద్యార్థి ఆకలి తీరడమే కాకుండా, డ్రాపవుట్స్, హాజరు తగ్గటం వంటి సమస్యలు ఉండవని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకం ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, మండల విద్యాశాఖ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కొత్త గోళ్ళవిడిపి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ (ఈసీసిఈ ) కార్యక్రమం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(జనవరి 04): మండల పరిధిలోని కొత్తగోళ్ళవిడిపి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త పూజల మూర్తెమ్మ ఆధ్వర్యంలో ఈ సి సి ఈ డే కార్యక్రమాన్ని యర్రగొండపాలెం ఐ సి డి యస్ సిడి పి ఓ పద్మావతి, బోయలపల్లి సెక్టార్ సూపర్ వైజర్ కే. వి. సుబ్బమ్మ ల ఆదేశాల మేరకు చిన్నారుల తల్లులు, సంరక్షకులతో ఈసీసీ ఈ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అంగన్వాడీ కార్యకర్త పూజల మూర్తెమ్మ ఈ సి సి ఈ కార్యక్రమం పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించారు అంగన్వాడి కేంద్రంలో పోషక విలువలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. చిన్నారులకు ఆటపాటలతో చక్కని విద్యను బోధిస్తామని అన్నారు అంగన్వాడి కేంద్రంలో రెండున్నర నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించాలని చిన్నారుల తల్లులకు,సంరక్షకులకు క్షుణ్ణంగా వివరించారు అంగన్వాడి కేంద్రంలో చేర్పించిన చిన్నారులకు విద్యతోపాటు పౌష్టికాహారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ హెల్త్ క్లినిక్ సి. హెచ్. ఓ డా వి. రాజేష్,ఏ యన్ యమ్ పుల్లమ్మ అంగన్వాడీ ఆయా నాగేశ్వరి, ఆశవర్కర్ శారమ్మ లతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య



అగ్ని న్యూస్, కంభం (జనవరి 04) : కంభం మండలం హజరత్ గూడెంలో శనివారం విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సుదీర్ (24) కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు యువకుడిని హుటాహుటిన కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆ యువకుడు మృతి చెందాడని నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## బాగా చదవండి పరీక్షలకు సిద్ధం కండి


### 10వ తరగతి ప్రజ్ఞా వికాస పరీక్ష విజేతలకు అభినందన సభలో యు టి ఎఫ్ రాష్ట్ర నాయకులు ఓ వి వీరారెడ్డి



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి4):

డిసెంబర్ 24వ తేదీన ఎస్ఎఫ్ఐ,యుటిఎఫ్ ప్రకాశం జిల్లా కమిటీలు నిర్వహించిన 10వ తరగతి ప్రజ్ఞ వికాస పరీక్ష విజేతలకు మార్కాపురంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల నందు అభినందన సభ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఓవి వీరారెడ్డి మాట్లాడుతూ అధ్యయనం పోరాటం అనే నినాదంతో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యలపై పోరాటాలు మాత్రమే కాకుండా విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆపద కాల సమయంలో సేవాసహాయ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటున్నది అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 5000 మంది 10వ తరగతి విద్యార్థులు ఈ ప్రజ్ఞ వికాస పరీక్షను ఉపయోగించుకున్నారని వారందరినీ అభినందిస్తూ ఈ అభినందన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఎఫ్ ఐ మాజీ నాయకులు డి కే యం రఫి మాట్లాడుతూమార్కాపురం పట్టణంలో 500 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారని, ప్రతి స్కూలు మొదటి ముగ్గురికి సర్టిఫికెట్ ఇస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు ఇంకా నిర్వహించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ సభకు మార్కాపురం ఎస్ ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి సాయి అధ్యక్షత వహించగా, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఓ వి వీరారెడ్డి బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు డి కే యం రఫీ, ఎస్ఎఫ్ఐ నాయకులు రామాంజి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్డబ్ల్యూఎస్ డీఈ,ఏఈ లను కలిసిన తెదేపా యువ నాయకులు



అగ్ని న్యూస్, పొదిలి (జనవరి 04): ఆర్డబ్ల్యూఎస్ డీఈ లక్ష్మణ్ నాయక్, ఏఈ నారాయణ స్వామిలను టిడిపి పట్టణ ముల్లా ఖుద్దూస్, మైనారిటీ సెల్ యువ నాయకులు ముల్లా ఖయ్యూం లు శనివారం కలిసి పూలమాలవేసి, శాలువా కప్పి, మెమొంటోలను అందించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth

05 ఆదివారం , జనవరి 2025

# తహసీల్దార్ చిరంజీవి కి 2 వ సారి ప్రశంస పత్రం



Certificate of Merit
ప్రశంసా పత్రం

Sri K.CHIRANJEEVI, TAHSILDAR, MARKAPUR

in recognition of your exemplary performance and contribution to the REVENUE Department in MARKAPUR Division for the month of **December**, 2024, this certificate is bestowed upon you.

**Your inspiring work is highly appreciated.**

Place: Markapur
Date: 01.01.2025

Sri B.Sahadhith Venkat Trivinag, I.A.S.,
Sub Collector & Sub Divisional Magistrate
Markapur Division, Prakasam District

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 04): రాష్ట్ర ప్రభుత్వం వారు అమలు చేస్తున్న రెవిన్యూ శాఖకి సంబంధించిన సేవలను ప్రజలకు చేరువయ్యే విధానములో మార్కాపురం సబ్ కలెక్టర్ ఒక నూతన విధానాన్ని డివిజన్ లో ప్రవేశపెట్టారు. ఒక మాసములో ఎవరైతే అన్ని సర్వీసెస్ లో ముందంజలో ఉండి ప్రజలకు సేవ చేస్తారో వారి లోడివిజన్ లో ఒక తహసీల్దార్ కి బెస్ట్ అవార్డు ప్రకటించారు. అందులో భాగంగా నవంబర్ మాసమునకు గాను మొదటగా మార్కాపురం తహసీల్దార్ చిరంజీవిని ఎంపిక చేసి బెస్ట్ తహసీల్దార్ అవార్డు ను అందజేశారు. డిసెంబర్ మాసమునకు కూడా ఉత్తమ తహసీల్దార్ గా మార్కాపురం తహసీల్దార్ కె. చిరంజీవిని ఎంపిక చేసి ప్రశంస పత్రమును అందజేశారు.



## వివాదస్పద సిసి రోడ్డుకు పరిష్కారం చూపిన అధికారులు

అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 04): రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి కోసం గ్రామాభివృద్ధి కోసం సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని నిధులు వెచ్చించటం అందరికి విధితమే. విషయానికి వస్తే తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామం లో సిసి రోడ్డు నిర్మాణం కోసం పనులు మొదలు పెట్టగా కొన్ని రోజులక్రితం అయితే సీసీ రోడ్డు వేయద్దు ఇది రస్తా కాదు అంటూ పోతలపాడు గ్రామానికి చెందిన రావులపల్లి రమణయ్య, వెంకటేశ్వర్లు, కాశమ్మ లు అడ్డుకోగా శనివారం నాడు ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, ఈపిఓ ఆర్డీ టీ సుకుమార్, తహసీల్దార్ యూ విజయ భాస్కర్ రికార్డుల పరంగా ఇది గ్రామ కంఠం లో రస్తా అని తెలిపారు. ఇరు వర్గాల మధ్య కొంతమేర వాగ్వాధం జరుగగా తర్లుపాడు ఎస్ఐ బి బ్రాహ్మనాయుడు సర్దుమనిచేలా చేసి మండల అధికారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి రామాంజనేయ రెడ్డి సిసి రోడ్డుకు మార్కింగ్ వేయించారు. జెసిబి ద్వారా రోడ్డు పనులు జరిగేలా దగ్గర ఉండి మండల అధికారులు పరిష్కారం చూపటంతో ఆ వీధి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బీద మస్తాన్ రావు యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన వివిధ సంఘాల నేతలు



(అగ్ని ప్రతినిధి, నెల్లూరు )

రెండవ సారి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అందరి వాడు యదుకులతేజ ప్రముఖ పారిశ్రామికవేత్త బి యం ఆర్ గ్రూప్ అధినేత రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ కు నెల్లూరు జిల్లా యాదవ్ భవన్ ట్రస్ట్ చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ బొమ్మి నాగ కిశోర్ యాదవ్ అధ్యక్షతన హెూటల్ రాధ గెస్ట్ ఇన్ నందు యాదవ, పద్మ శాలి, గౌడ, విశ్వాబ్రాహ్మణ ముదిరాజ్ మత్స్యకార రజక బొందిలి దూదేకులమేదర, రాజు కులాల జిల్లా నాయకులు, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, మహిళా నాయకురాలు బిసి ఉద్యోగుల సంఘం నాయకులు,యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు,యాదవ్ భవన ట్రస్ట్ సభ్యులు ఘనంగా గజమాలలతో శాలువతో సత్కరించి వారికి అభినందనలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీద మస్తాన్ రావు యాదవ్ ఎన్నో సంవత్సరాలుగా నిర్మాణంలో నిలచిపోయిన బి సి సంక్షేమ భవనమును ప్రభుత్వంతో చర్చించి త్వరితగతిన పూర్తి చేసుకొనే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుల గణన ను ప్రభుత్వం త్వరితగతిన చేపట్టే విధంగా రాజ్యసభ లో ఒత్తిడి చేస్తామని చెప్పారు. తద్వారా బడుగు బలహీన వర్గాలకు చట్ట సభల్లో ప్రాముఖ్యత లభిస్తుందని రాజకీయ లబ్ధి చేకూరుతుందని తెలిపారు. బడుగు బలహీనవర్గాల వారికి ప్రభుత్వ పథకాలు, యం ఎస్ యం ఈ ప్రోగ్రాంలు లబ్ధి చేకూర్చే విధంగా సూచనలు తన కార్యాలయంలో ఎల్ల వేళల పొందవచ్చు అని అందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్యా ఉద్యోగు వ్యాపార రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి సి సంఘం నాయకులు లాక వెంగళరావు యాదవ్, ద్రావిడ దేశం పార్టీ కృష్ణారావు, రాష్ట్ర ముదిరాజ్ నాయకులు కనకట్ల రఘురామ్, నేత నాయకురాలు డా మారం విజయ లక్ష్మి మత్స్యకార నాయకులు పోలిశెట్టి , దూదేకుల సంఘం నాయకురాలు మస్తానమ్మ, గౌడ సంఘం నాయకులు శ్రీనివాసులు, విశ్వ బ్రాహ్మణ నాయకులు శేషయ్య, బొందిలి సంఘం నాయకులు తరుణ్ సింగ్, పల్లె కాపు సంఘం నాయకులు రామకృష్ణ, రజక సంఘం నాయకులు రవీంద్ర, బిసి సంక్షేమ ఉద్యోగుల సంఘం నాయకులు సుంకు వెంకటేశ్వర్లు, వై ఈ పి ఏ చైర్మన్ డా మాదాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు గుర్రం నాగేశ్వరరావు, వై ఈ ఎస్ కార్యదర్శి కనక రాజు యాదవ్, మాజీ జెడ్పిటిసి రాచర్ల రవి కుమార్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర యాదవ్, ఈ ఎన్ ఈ ఎల్ హాస్పిటల్ అధినేత నాగేంద్ర ప్రసాద్ యాదవ్,సి హెచ్ హరి బాబు యాదవ్ తదితరులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. రాధే గెస్ట్ ఇన్ బొమ్మి రాధయ్య యాదవ్, బిసి సంఘం నాయకులు దేవరాల సుబ్రమణ్యం యాదవ్, ఆల్ఫాహేచరీస్ దూడల సుధాకర్ యాదవ్,బొనిగి ఆనందయ్య యాదవ్,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పలమాల హరీ యాదవ్,సలీం,యాదవ్ భవన సభ్యులు ఆనంగి రమణయ్య యాదవ్,రాయి రమణయ్య యాదవ్,సి విరమణయ్య యాదవ్, గంగూల మధుసూధన్ యాదవ్,ఉడుత శ్రీహరీ యాదవ్ తదితరులు అతిధిలుగా పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# నిజాలను నిర్భయంగా రాసే పత్రిక అగ్ని

**- అగ్ని క్యాలెండర్ ఆవిష్కరించిన సిఐ, సర్పంచ్, ఈఓఆర్డి**





అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 04): నిజాలను నిర్భయంగా రాసే పత్రిక అగ్ని దిన పత్రిక అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గ కేంద్రం యర్రగొండపాలెం పట్టణంలో శనివారం అగ్ని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐ సిహెచ్ ప్రభాకర్ రావు, సర్పంచ్ రామావత్ అరుణబాయి, ఈఓఆర్డి ఈదుల రాజశేఖర్ రెడ్డి లు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నిజాలను నిర్భయంగా రాసే పత్రిక కేవలం అగ్ని దినపత్రిక మాత్రమే అని అన్నారు. స్థానిక సమస్యలతో పాటు రాజకీయంగా ఉన్న ప్రతి సమస్యను ప్రజలకు తెలియజేస్తూ ఆనతి కాలంలోనే అగ్ని దినపత్రిక ప్రజల మన్ననలను పొందిందన్నారు. గతంలో ఏ పత్రిక పొందని రీతిలో ప్రజల తోడ్పాటు పొందిన ఘనత అగ్నికి మాత్రమే దక్కుతుందన్నారు. జిల్లాలో భవిష్యత్తులో అగ్ని పత్రిక ప్రథమ స్థానంలో నిలవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అనంతరం అగ్నిక్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, రిపోర్టర్లు పాల్గొన్నారు.



# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

అగ్నిన్యూస్,పెద్దారవీడు(జనవరి4):మండల కేంద్రమైన పెద్దారవీడులో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ఎంఈఓ పి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, కళాశాల ప్రిన్సిపాల్ కెవి సుబ్బారెడ్డి, మండల టిడిపి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి లు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలకు మా వంతు సహాయ సహకారాలుఎల్లవేళలా ఉంటాయని ఆయన తెలిపారు. గొట్టం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల కొరకు ఎర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి లసహకారంతో కళాశాలకు కావలసిన సౌకర్యాలను మంజూరు చేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి గుమ్మా గంగరాజు, పెద్దారవీడు ఎంపీటీసీ గొట్టంవేణుగోపాల్ రెడ్డి, నాయకులు ఇండ్ల రామకృష్ణారెడ్డి, జి రామనారాయణరెడ్డి, గొట్టంరామకృష్ణారెడ్డి, గొట్టం వెంకటరెడ్డి, తిరుమలరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మూడమంచు ఆవులక్క, చెన్న బోయిన చంద్ర శేఖర్, బొమ్మన పోయిన శివయ్య, జయరావు పాల్గొన్నారు



## నైపుణ్యాభివృద్ధి శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి4): మార్కాపురం పురపాలక సంఘం, మెప్మా ఆధ్వర్యంలో వివిధ రకాలైన సేవలు అందించే వారి కోసం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా మార్కాపురం పురపాలక సంఘం పరిధిలో వివిధ రకాలైన సేవలు అందించేవారు అనగా ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, ఏసీ, గీజర్, టీవీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ రిపేర్ చేసేవారు బ్యూటీషియన్ (స్త్రీ పురుషులు) తదితర సేవలు అందించే వారికి అందరికీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఎన్ ఎస్ డి సి ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ తో పాటుగా అర్హత పొందిన వారికి హెూమ్ ట్రెనింగ్ ప్లాట్ఫారం ద్వారా ఆన్ బోర్డ్ చేసి జీవనోపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. కావున పైన తెలిపిన సేవలు అందించే ఆసక్తి కలిగిన అభ్యర్థులు జనవరి 8వ తేదీ లోపు మెప్మా కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కమిషనర్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7901610241, 7901610232, 7901610223 నెంబర్లను సంప్రదించాలని కోరారు. దరఖాస్తులతో పాటు రేషన్ కార్డు ఆధార్ కార్డు బ్యాంకు పాస్బుక్ పాన్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు అందజేయాలని కమిషనర్ తెలిపారు.

## అగ్ని క్యాలెండర్ ను ఆవిష్కరించిన సి ఐ మల్లికార్జున










అగ్ని న్యూస్, కంభం (జనవరి 04):

కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు శనివారం కంభం పోలీస్ స్టేషన్ నందు అగ్ని 2025 క్యాలెండర్ ను అగ్ని పత్రిక విలేకర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అగ్ని పేపర్ అని, వాస్తవాలను వెలికి తీసే పత్రిక అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిజ్జాల కిషోర్, బిజెపి నాయకులు బాదం మనోహర్ ,కనుమర్లపూడి లక్ష్మణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాదెల శ్రీను, బాదం కళ్యాణ్, జర్నలిస్టులు టి. ప్రసాదు, కే మస్తాన్ లు పాల్గొన్నారు.



# గిద్దలూరు నియోజకవర్గ అగ్ని క్యాలెండర్ ఆవిష్కరణ

- ప్రజా సమస్యలను ప్రస్ఫుటించడంలో ముందున్న అగ్ని పత్రిక
- సీఐ లు రామకోటయ్య,సురేష్









అగ్ని న్యూస్, గిద్దలూరు (జనవరి 04):

ప్రజా సమస్యలను ప్రస్ఫుటించడంలో ముందున్న పత్రిక అగ్ని న్యూస్ పేపర్ అని గిద్దలూరు గ్రామీణ సీఐ రామకోటయ్య, అర్బన్ సీఐ సురేష్ లు అభినందించారు. సామాన్య ప్రజానీకానికి అండగా ఉంటూ ప్రజా మన్ననలను పొందిన అగ్ని పత్రిక యాజమాన్యం ను వారు అభినందించారు. శనివారం తమ కార్యాలయంలో అగ్ని 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. గిద్దలూరు పాత్రికేయులు కూడా అగ్ని క్యాలెండర్ ను ఆవిష్కరించిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో నిర్మాత స్టాఫ్ రిపోర్టర్ అవిశినేని రమణయ్య, బీజేపీ నాయకులు ఉదయ శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ధృవ పత్రాలు లేకుంటే జరిమానా



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 04):

సరైన పత్రాలు లేని 26 వాహనాలకు మార్కాపురం పట్టణ టు టౌన్ ఎస్సై డా.రాజమోహన్ రావు జరిమానా విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలని తెలియజేశారు. సరైన ధృవ పత్రాలు లేకుంటే వాహనాలు బయటకు తీసుకురావద్దని సూచించారు.



# ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నాయకులు



(అగ్ని ప్రతినిధి, హైదరాబాద్)

హైదరాబాద్ లో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు,రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి ని శనివారం వారి నివాసంలో వైకాపా నాయకులు షంషీర్ ఆలీబేగ్,మేడ బదరీనాథ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందచేసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)